ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543

ఉదయం 12 24 66

Telephone: 4343

నిజాన్ని నిష్కర్షగా, నిష్పాక్షికంగా
చెప్పగలిగిన రాజకీయ వారపత్రిక
"జ్వాల"
సర్వాంగ సుందరంగా
అందరికీ అనుకూలంగా
1968 జనవరి 26న వెలువడుతుంది
సైజు ½ డెమ్మీ - పేజీలు: 16. వెల: పావలా
వివరాలకు, ఏజన్సీ వివరములకు
మేనేజరు, జ్వాల,
కాంగ్రెసు ఆఫీసు రోడ్డు, విజయవాడ 2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

అద్దెకు ఇవ్వబడును
కోళ్ళ ఫారమును అద్దెకు ఇవ్వబడును
3,000 Birds పెంచగల SHEDS తో, కోళ్ళమేత తయారుచేసే మిషనరీలతో ఇవ్వబడును. వలయు వారు యీ క్రింది ఎడ్రసునకు వ్రాయవలెను:
SITARAMA POULTRY FARM,
VIZIANAGARAM

సంపుటి 8 :: సంచిక 157 | విజయవాడ, డిసెంబర్ 8, 1967 శుక్రవారం | 6 పేజీలు :: 12 పైసలు

అధికారభాష సవరణ బిల్లు ప్రతిపాదన నిరోధానికి విఫలయత్నం

లోకసభలో హిందీ, ఇంగ్లీషు వాదుల మధ్య తీవ్ర వాగ్వివాదాలు

కారు ప్రమాదంలో మరణించిన విదేశస్థులు

అధికార రీత్యా వివరాలు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబర్ 7 — నిన్న మధ్యాహ్నం ఇక్కడకు అరుదైన్ దూరంలో జరిగిన కారు ప్రమాదంలో మృతిచెందిన విదేశస్థులు ఆస్ట్రేలియావారని నేడు ధృవపడింది.

దుర్మరణం పాలయినవారిలో యువకుని పేరు పీటర్ జాన్ సర్స్ అని, యువతి పేరు మిస్ బార్బరాలూయిస్ అని వెల్లడియింది. వీరిద్దరు పెళ్ళి పిటి 12వ తేదిన ఇక్కడకు వచ్చారని, అక్కడ నుంచి కాశ్మీరుకు వర్యటిస్తున్నారని తెలుస్తున్నది.

కేరళలో ఉత్పన్నమైన కార్మిక సమస్యలను పరిష్కరించడానికి త్రైపాక్షిక సమావేశం డిసెంబర్ 15వ తేదీన ప్రారంభం కానున్నట్టు తిరువేంద్రపురం.

ప్రధానితో శ్రీ ఘోష్ చర్చలు

సంతృప్తికరంగా వున్నాయట

కలకత్తా, డిసెంబరు 7— తాను ఢిల్లీలో ప్రధాని తోను, కేంద్ర నాయకులతోను జరిపిన చర్చలు సంతృప్తికరంగా వున్నాయని ముఖ్యమంత్రి డా॥ పి. సి. ఘోష్ నేడు పేర్కొనిరి.

డాక్టర్ ఘోష్‌తో పాటు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఎం తాను కూడా అదే విమానంలో ఢిల్లీ నుంచి వచ్చారు.

కేంద్ర హోమ్ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు అధికార భాషా సవరణ బిల్లును లోకసభలో ప్రతిపాదించడానికి లేచినప్పుడు సభలో తీవ్ర భాషాదురభిమానాలు వ్యక్తమయ్యాయి.

హిందీయేతర ప్రాంతాలవారికి శ్రీ నెహ్రూ ఇచ్చిన హామీలకు చట్టరూపం కల్పించే అధికార భాషా (సవరణ) బిల్లు జాతీయాభిప్రాయాన్ని ప్రతిబింబించుతున్నదని లోకసభలో నేడు బిల్లును ప్రవేశపెడుతూ హోం మంత్రి శ్రీ చవాన్ అన్నారు.

శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి (ఇండిపెండెంట్) పాయింటు ఆఫ్ ఆర్డరును లేవనెత్తుతూ బిల్లుతోపాటు హిందీ ప్రచారానికి ఉద్దేశించిన తీర్మానం రాజ్యాంగ విరుద్ధమని అభ్యంతరం తెలిపారు.

1965 తరువాత హిందీ ఒక్కటే అధికార భాష అని ఇంగ్లీషు సహభాష అని ఆయన అన్నారు.

అందుచేత ఆ తీర్మానంలోని పదజాలాన్ని సవరించాలని ఆయన కోరారు. హిందీ అధికారభాష కాగలదు. అనేదానికి బదులు హిందీ అధికార భాషగా వుంది అని సవరించాలని సవరించాలని ఆయన కోరారు.

పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను శ్రీ రామ్ సేవక్ యాదవ్ సమర్థించగా శ్రీ శ్రీకంఠన్ నాయర్ (ఆర్. ఎస్. పి.) మిగతా అరుగా హిందీ సామ్రాజ్యవాదాన్ని ఇక అంత మొందించాలని అన్నారు.

"ఇంగ్లీషును నిషేధించి హిందీని రుద్దితే దేశంలో ఐక్యత వుండదు" అని ఆయన హెచ్చరించారు.

దాంతో హిందీ ఇంగ్లీషు భాషాభిమానుల మధ్య తీవ్ర వాగ్వివాదం ప్రారంభమయినది.

శ్రీ ఆనంద నంబియార్ మాట్లాడుతూ, బిల్లును ప్రతిపాదించే దశలోనే తీ సమస్యలను పరిష్కరించడం జరిగిందని పాయింటు ఆఫ్ ఆర్డర్లను లేవనెత్తడం తగదని అన్నారు.

ప్రశాంతంగా వుండవలసిందని స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ప్రశ్నోత్తరాల తర్వాత ఏర్పడిన అనంతరం స్పీకరు శ్రీ సంజీవరెడ్డి శ్రీ యాదవ్‌ను మాట్లాడవలసిందని కోరారు.

శ్రీ యాదవ్ మాట్లాడుతూ, బిల్లుపై ప్రశాంతంగా చర్చించడానికి ఢిల్లీలో భాషా అధికార సదస్సు సందర్భంగా అంగీకరించిన వారిని సమావేశపరచవలసిందని కోరారు.

శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి, పాయింట్ ఆఫ్ ఆర్డరు పేర గోవిందదాస్ సమర్థిస్తూ ఆ తీర్మానం రాజ్యాంగ విరుద్ధమైనదని దాన్ని చర్చ జరిగితేనే అయిన బాగుండేదని.

శ్రీ శరత్ దేవ్, శారదముఖర్జీ (కాంగ్రెస్) మాట్లాడుతూ రాజ్యాంగంలోని 343 విధిలో హిందీ అధికారిక భాషగా "వుండవలెను" అన్న పదాన్ని ఆదేశించి దాన్ని "వుపయోగించవలెను" అని వాదించారు. ఇంగ్లీషు జ్ఞానం తప్పనిసరి అని దీని తీర్మానం తొలిరూపం ప్రకారం కేంద్ర ప్రభుత్వోద్యోగాలకు హిందీ జ్ఞానం అవసరమనే నిర్బంధం ఏమీ లేదు, అందుచేత అభ్యంతరం జరిగింది.

నేడిక్కడ జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నూతనంగా కలిపిన ఈ మార్పులకు హిందీ, హిందీయేతర ప్రాంతాల వారు కూడా అమోదాన్ని తెల్పారు. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం రాష్ట్రపతికి పంపి ఆమోదింపజేయగలదని హోం మంత్రి శ్రీ చవాన్ సమావేశంలో చెప్పారు.

మూడు మినహాయింపులు

అధికార భాషా (సవరణ) బిల్లుకు హిందీయేతర ప్రాంతాలకు చెందిన సభ్యులనుంచి వస్తున్న వ్యతిరేకతను తట్టుకోవడానికి బిల్లులో మూడు మార్పులను అంగీకరించవలసి వచ్చింది. నిన్న జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ సమావేశంలో ప్రభుత్వం అంగీకరించినట్టు తెలుస్తున్నది.

హిందీయేతర రాష్ట్రాలతో ఉత్తర ప్రభుత్వ తరాలు హిందీలో సమాచారం పంపడానికి హిందీ ప్రాంతాలకు అవకాశాన్ని కలగచేయడం తప్పనిసరి అయితే అలా

(మిగతా 9వ పేజీలో)

విభిన్న దృక్పథాలకు ప్రాతినిధ్యం కల్పించడానికి చేసిన ఉత్కృష్టప్రయత్నంగా చావన్ అభివర్ణన

న్యూఢిల్లీ, డిసెంబర్ 7—

హిందీయేతర ప్రాంతాలవారికి శ్రీ నెహ్రూ ఇచ్చిన హామీలకు చట్టరూపం కల్పించే అధికార భాషా (సవరణ) బిల్లు జాతీయాభిప్రాయాన్ని ప్రతిబింబించుతున్నదని లోకసభలో నేడు బిల్లును ప్రవేశపెడుతూ హోం మంత్రి శ్రీ చావన్ అన్నారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ మాట్లాడుతూ "షల్" అన్న పదాన్ని హిందీలో అనువదించడంలో పొరపాటు జరిగిందని దానిని సవరించాలని అన్నారు.

సభ భోజన విరామానికి వాయిదా పడిన సందర్భంలో స్పీకర్ మాట్లాడుతూ తిరిగి సభ నేటి మధ్యాహ్నం సమావేశమయినప్పుడు అధికార భాషా సవరణ బిల్లును దానితో పాటు అధికార తీర్మానాన్ని చర్చకు ప్రతిపాదించారు.

(మిగతా 9వ పేజీలో)

శ్రీ కనుంగో పాట్నా రాక

ముఖ్యమంత్రి, కాంగ్రెసు, శోషిత్‌దళ్ నాయకుల స్వాగతం

పాట్నా, డిసెంబర్ 7—బీహార్ గవర్నరుగా నియమితులయిన శ్రీ విశ్వానంద కనుంగో కలకత్తానుంచి నేటి ఉదయం ఇక్కడకు వచ్చిన సందర్భంలో కాంగ్రెసు, శోషిత్‌దళ్ నాయకులు అఖండ స్వాగతం ఇచ్చారు.

మంత్రివర్గం తరపున ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా రైల్వే స్టేషన్‌లో శ్రీ కనుంగోకు స్వాగతం చెప్పారు. బీహార్ మంత్రివర్గం అభిప్రాయాన్ని తోసిపుచ్చి శ్రీ కనుంగోను గవర్నరుగా నియమించినందుకు నిరసనగా ఇతర మంత్రులు నేడు స్వాగతం యివ్వడానికి హాజరు కాలేదు.

ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా శ్రీ కనుంగో తన్నిన ప్రత్యేక కంపార్టుమెంటులోకి వెళ్ళి ఆయనను ఆలింగనం చేసికొని స్వాగతం చెప్పారు. అయితే వేదికపున్నవారు "కనుంగో జిందాబాద్" అంటూ నినాదాలు చేశారు.

అధికారభాష సవరణ బిల్లులో మార్పులు

దేశంలో సామరస్య వాతావరణ పరిరక్షణకు కేంద్రమంత్రి వి.కె.ఆర్.వి. రావు ప్రతిపాదన

హిందీవారికి ఇంగ్లీషుతో పనిలేకుండా కేంద్ర ఉద్యోగావకాశాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 7—

కేంద్రప్రభుత్వ ఉద్యోగాలకు హిందీ లేక ఇంగ్లీషు భాషా జ్ఞానాన్ని నిర్బంధం చేస్తూ అధికార భాషా (సవరణ) బిల్లుకు హిందీయేతర భాషా ప్రాంతాలకు చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు డాక్టర్ వి.కె.ఆర్ వి. రావు (మైసూరు), శ్రీ జైనుఫ్‌లాల్ హాథీ (గుజరాత్) సవరణ ప్రతిపాదించారు.

లోకంతీరు

"మీ పేరు పేపర్లో పడలేదను కొంటున్నారు గదా! మీకోరిక నెరవేర్తుంది లెండి. రాబడిపన్ను కట్టనివారి పేర్లు పేపర్లో వేస్తారట!"

ఆగ్రాలో రెండు పోస్టాఫీసులకు నిప్పు

ఇంగ్లీషు వ్యతిరేక ప్రదర్శకులచే

ఢిల్లీలో కూడా ఆందోళన చర్యలు కొనసాగింపు

ఆగ్రా, డిసెంబర్ 7—

ఇంగ్లీషు వ్యతిరేక ప్రదర్శకులు నేటి ఉదయం ఇక్కడ రెండు పోస్టాఫీసులకు నిప్పు పెట్టారు. అయితే, సకాలంలో మంటలను అదుపులోనికి తెచ్చారు.

ముందుగా మంటలు తెల్లవారు జామున ఒంటి గంటలకు ఆగ్రా యూనివర్శిటీ పోస్టాఫీసు నుంచి కనపడచ్చినట్టు అధికారులు తెలియచేశారు.

కొంత వర్నిచర్, చెత్తకాగితాలతో నిండిన అయిదు సంచులు, అప్పుపాలాలు, స్టాంప్ వెండర్స్ కౌంటర్ బుగ్గిపాలయినవి.

రెండవ అగ్ని ప్రమాదం ఉదయం దాదాపు 9.30 గంటలకు గొల్వా పోస్టాఫీసులో జరిగింది.

రెండు ఎక్స్‌ట్రా కౌంటర్లు, వర్నిచర్, పత్రాలు రికార్డులతో సహా సర్వం ధ్వంసమయ్యాయి. పోస్టాఫీసు సిబ్బంది మంటలను అదుపులోనికి తెవడానికి ప్రయత్నించారు.

విద్యార్థి నాయకులను అరెస్టు చేసిన తర్వాత, దౌత్యకార్యాలయ ఇంగ్లీషుకు వ్యతిరేకంగా ఆందోళన జరుపుతున్నవారితో చేరి ప్రభుత్వం అప్రతిష్ఠపాలు చేయాలని పోలీసులు పేర్కొన్నారు. [illegible] 15 రోజులపాటు 144 సెక్షను విధించారు.

విద్యా సంస్థలన్నింటికి మూడు రోజులపాటు మూసివేశారు.

న్యూఢిల్లీలో ఆందోళన

న్యూఢిల్లీ, డిసెంబర్ 7— [illegible] ఇంగ్లీషు వ్యతిరేక ఆందోళన [illegible] రోజున కూడా కొనసాగింది.

[illegible] ఇంగ్లీషు వ్యతిరేక ప్రదర్శకులు [illegible] జరిగింది.

[illegible] ఆందోళన చర్యలు [illegible] వేయడానికి ప్రధానోపాధ్యాయుల నిరాకరించిన సందర్భంలో రాళ్ల దాడుల వల్ల కొన్ని స్కూళ్ళలో గాజు కిటికీలు పగిలిపోయాయి.

నేడు ఆందోళన నగరంలో మరికొన్ని ప్రాంతాలకు విస్తరించింది.

కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ నిజలింగప్ప ఎన్నిక

మిగిలిన అభ్యర్థులు పోటీనుంచి తప్పుకొన్నట్టు శ్రీ సాదిక్ అలీ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 7—

భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడుగా మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు నేడు రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ సాదిక్ అలీ ప్రకటించారు.

శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ గుల్జారీలాల్ నందా, శ్రీ మోహన్ ధారియా, శ్రీ కె. హనుమంతయ్య పోటీ నుంచి తప్పుకొన్నట్టు శ్రీ సాదిక్ అలీ తెలియజేశారు.

శ్రీ సాదిక్ అలీ తన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

"కాంగ్రెసు అధ్యక్ష పదవికి అభ్యర్థులైన శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ గుల్జారీలాల్ నందా, శ్రీ మోహన్ ధారియా, శ్రీ కె. హనుమంతయ్య తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకొన్నట్టు లాంఛనంగా తెలియజేశారు. ఈ ఉపసంహరణలు జరగడంతో శ్రీ నిజలింగప్ప ఒక్కరే రంగంలో మిగిలారు.

"అందుచేత, సంస్థ నియమావళి ప్రకారం భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ నిజలింగప్ప ఎన్నికైనట్టు నేను ప్రకటిస్తున్నాను."

శ్రీ హనుమంతయ్య వ్యాఖ్య

కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ నిజలింగప్ప ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి వీలుగా పోటీనుంచి తప్పుకొన్న పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. హనుమంతయ్య నేడు యు. ఎన్. ఐ. విలేకరితో మాట్లాడుతూ, తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకుంటున్నట్టు తెలుపుతూ శ్రీ సాదిక్ అలీకి లేఖ వ్రాసినట్టు తెలియజేశారు.

శ్రీ హనుమంతయ్య ఇంకా ఇలా చెప్పారు:

"కాంగ్రెసు అధ్యక్షుడుగా ఇంతవరకు కన్పడిగాడు ఎవరూ ఎన్నికకాని పక్షాన బెంగుళూరు సిటీ డిస్ట్రిక్ట్ కమిటీ నా పేరును ప్రతిపాదించింది. తత్ఫలితంగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, శ్రీ కామరాజ్ సంయుక్తంగా శ్రీ నిజలింగప్ప పేరును సూచించారు. దానితో మా కోర్కె ఫలించింది. శ్రీ నిజలింగప్ప ఎన్నికకు అడ్డుగా నిలవడం నాలక్ష్యం కాదు."

(ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ మహాసభ డిసెంబర్ 31వ తేదీ నుంచి మూడు రోజులపాటు కొన్నూరులో జరగనున్నది.

సింహళానికి తుపాను

కొలంబో, డిసెంబర్ 7—సింహళం తూర్పు కోస్తాలో శీఘ్రమైన తుపాను, అధిక వర్షాలవల్ల వేలాది ప్రజలు నిర్వాసితులైనారు. బాటిన్‌లోనూ బట్టికాలో సింహళం లోని ఇతర ప్రాంతాలలో వందలాది పూరిగా తెగిపోయాయి. తలైమన్నారికి (బంగోమలికి రైళ్ళ రాకపోకలు వరదల కారణంగా నిలిపివేయ బడినాయి. గంటకు 40 మైళ్ళ వేగంతో తుపాను గాలులు వీస్తున్నాయి.

తుపాను గాలుల వల్ల విస్తృత కొలంబో నగరంలో దాని పరిసరాలు నష్టపడినాయి. రేవును మూసివేశారు. నౌకల రాకపోకలను ఆపివేశారు. నేటి ఉదయం వాతావరణం కొంత మెరుగుపడింది. వరదలు తుపాను కారణంగా టెలికమ్యూనికేషన్ సంబంధాలు దెబ్బతిన్నాయి. గత పదిరోజులుగా కొనసాగుతున్న టెలికమ్యూనికేషన్ పనివారల సమ్మె ఇప్పుడు అంతమయ్యే సూచనలు కనపడటం లేదు.

బెంగుళూరుకు రాష్ట్రపతి రాక

బెంగుళూరు, డిసెంబర్ 7— రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నేటి ఉదయం 11.35 గంటలకు ఢిల్లీనుంచి ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చారు. ఆయన బెంగుళూరులో రెండు రోజులు వుంటారు.

ఆయన హిందూస్థాన్ విమానాశ్రయంలో దిగగానే గవర్నర్ శ్రీ బి. ఎస్. పాఠక్, ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప ప్రభృతులు స్వాగతం చెప్పారు.

రాష్ట్రపతి పదవి స్వీకారానంతరం డాక్టర్ జాకీర్ హుసేన్ బెంగుళూరు సందర్శించడం ఇదే ప్రథమం.



విజయవాడ పెద్ద జరిగిన వ్యాను ప్రమాదం దృశ్యం. ఈ దుర్ఘటనలో ఆస్ట్రేలియాకు చెందిన ఒక యువకుడు, యువతి దుర్మరణం పాలైనారు. వ్యానులో పడివున్న ఆస్ట్రేలియన్ యువకుని మృత దేహాన్ని చిత్రంలో చూడవచ్చు.

1967 డిసెంబర్ 8 శుక్రవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
మార్గశిర శుద్ధ సప్తమి
సప్తమి: సా॥ 3.14 శతభిషం: రా॥ 10.48
శేష వర్జ్యం: ఉ॥ 6.52 వరకు తి॥ 5.33 నుంచి

1967 డిసెంబర్ 9 శనివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
మార్గశిర శుద్ధ అష్టమి
అష్టమి: సా॥ 4.13 పూర్వాభాద్ర: రా॥ 12.27
శేష వర్జ్యం: ఉ॥ 7.21 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

భాషాందోళన

దేశంలో అధికార భాషకు సంబంధించిన ఆందోళన రానురాను వెర్రితలలు వేస్తున్నది. బుధవారం నాడు లోకసభలో జరిగిన సంఘటన దీనికొక నిదర్శనం.

అధికార భాషల సవరణ బిల్లు ప్రతిని జనసంఘం సభ్యుడు శ్రీ హుకుంచంద్ కచ్వాయ్ లోకసభలో తగులబెట్టారు. ఇది అపూర్వ చర్య. సభకు అగౌరవకరం. బాధ్యతాయుతులైన వారు చేయవలసిన పని కాదు. ఇంగ్లీషుపట్ల సభ్యునికి ఎంతైనా విద్వేషం వుండవచ్చు. ఇంగ్లీషుకు అధికార భాషగా సముచిత స్థానమిస్తున్న బిల్లు ఆయనకు రుచించక పోవచ్చు. కాని, తన వ్యతిరేకతను హుందాగా వ్యక్తం చేయడానికి దహనక్రియ కంటె మంచి పద్ధతులు లేవా?

ఈ చర్య అనుచితమైనది కనుకనే ప్రతిపక్షాల సభ్యులందరు దాన్ని తీవ్రంగా విరసించారు. శ్రీ కచ్వాయ్ చర్యకు ఆయన పార్టీ నాయకుడు శ్రీ వాజ్‌పాయ్ కూడా నొచ్చుకుని పార్టీ తరపున క్షమాపణ కూడా కోరారు. స్పీకరు శ్రీ కచ్వాయ్‌ను మందలించారు.

ఈ సంఘటనవల్ల భాషా దురభిమానాలు ఎంతదూరం పోతున్నాయో గ్రహించవచ్చు. ఉత్తర రాష్ట్రాలలో హిందీవాదుల ఆవేశాలకు ఇది మచ్చుతునక. లోకసభలో జరిగిన సంఘటన బయట జరుగుతున్నదానికి ఒక చిహ్నం.

కొన్నేళ్ళ క్రిందట హిందీకి వ్యతిరేకంగా మద్రాసులో జరిగిన అల్లరులు వంటివి ఇప్పుడు ఉత్తర రాష్ట్రాలలో ఇంగ్లీషుకు వ్యతిరేకంగా, అధికార భాషల బిల్లుకు వ్యతిరేకంగా జరుగుతున్నాయి. లక్నోలో, బెనారస్‌లో ప్రారంభమైన విద్యార్థుల, తదితరుల ఆందోళన, విధ్వంసకర్యలు తదితర ప్రాంతాలకు కూడా వ్యాపిస్తున్నాయి. భారత రాజధాని సయితం ఈ అల్లరుల నుంచి తప్పించుకోలేక పోయింది.

శివసేన, నాగసేన, భీమ్‌సేన మొదలైన సేనల పద్ధతిలో హిందీసేన ఒకటి బయలుదేరింది. ఈ "హిందీ సైనికులు" ఢిల్లీలో ఇంగ్లీషు సైన్ బోర్డులను తగులబెట్టడం, అధికార భాషల బిల్లు ప్రతులను తగులబెట్టడం సాగిస్తారట. ఢిల్లీ యూనివర్సిటీలో కూడా యుద్ధవిధిగా అల్లర్లు సాగాయి. ఆగ్రా, పాట్నా మొదలైన నగరాలలో కూడా ఇంగ్లీషు వ్యతిరేకోద్యమం జాగుప్సాకరంగా సాగుతున్నది.

దేశం భవితవ్యాన్ని గురించి, ముఖ్యంగా సమైక్యాన్ని గురించి ఏ కొంత ప్రశాంతంగా ఆలోచించేవారికైనా ఈ సంఘటనలు తీవ్రాందోళన కలిగిస్తాయి. ఈ అల్లరులను జరుపుతున్న విద్యార్థులుగాని, తదితరులుగాని, వాటిని రెచ్చగొడుతున్న జనసంఘ్, ఎస్. ఎస్. పి. నాయకులుగాని హిందీపట్ల ఇంత దురభిమానాన్ని ఎందుకు ప్రదర్శిస్తున్నారు? ఇంగ్లీషును బహిష్కరించి, హిందీని ఇష్టంలేనివారిపై బలవంతంగా రుద్ది వారు బాపుకునే దేమిటి?

ఇంగ్లీషు తెలిసినవారు దేశంలో కొద్దిమందే వుండవచ్చు. కాని, వారు మొత్తం దేశంలో అన్ని రాష్ట్రాలలో వున్నారు. హిందీ తెలిసినవారు ఉత్తరాదిలో వుండవచ్చు. కాని, వారు హిందీ మాతృభాషగా గల రాష్ట్రాలలోనే వున్నారు. అయినప్పుడు ఒక ప్రాంతీయ భాషను తీసుకువచ్చి దేశమంతటికి అధికార భాషగా రుద్దబోవడంలో అర్థం వున్నదా? ఇది దేశ విచ్ఛిత్తికే తోడ్పడదా?

పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును బట్టి ఇంగ్లీషును గాని, హిందీని గాని ఇష్టంలేని వారిపై ప్రభుత్వం రుద్దడంలేదు. హిందీ రాష్ట్రాలవారు తమలో తాముగాని, కేంద్రంతోగాని హిందీలోనే వ్యవహారాలు నడుపుకోవచ్చు. ఇతర రాష్ట్రాలవారు ఇంగ్లీషులోగాని, కోరితే హిందీలోగాని వ్యవహారాలు జరుపుకోవచ్చు. ప్రస్తుతపు ఆవేశ కావేషాల మధ్య ఇంతకంటె మరొక మార్గం వున్నదా? దేశం సమైక్యాన్ని కాంక్షించే వారందరు ఇటి మధ్యమ మార్గాన్నే దేనినో సమర్థించడం కర్తవ్యం కాదా?

జనసంఘ్, ఎస్. ఎస్. పి. వంటి పార్టీలు ఈ విషయాన్ని ఎందుకు గ్రహించవు?

పుష్కలంగా పంట

రెండేళ్ళ అనావృష్టి, తీవ్ర దుర్భిక్షం తర్వాత, ఈ ఏడాది పుష్కలంగా పంటలు పండే అవకాశాలు సంతృప్తి కలిగిస్తాయి. ఆహార ధాన్యాలు బాగా పండిన 1964-65 సంవత్సరంలో కూడా ఉత్పత్తి 8 కోట్ల 90 లక్షల టన్నులే కాగా, ఈ ఏడాది 9 కోట్ల 20 లక్షల నుంచి 9 కోట్ల 50 లక్షల టన్నులవరకు వుండవచ్చునని కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం అంచనా.

అనావృష్టి కాలంలో ఉత్పత్తి బాగా పడిపోయింది. సుమారు కోటిన్నర టన్నుల మేరకు కొరత ఏర్పడింది. భారీఎత్తున అమెరికా మొదలైన దేశాలనుంచి దిగుమతులు తెచ్చుకోవలసి వచ్చింది. అందుచేత ఈ ఏడాదిలో పూర్వాంకంకంటె హెచ్చుగా ఉత్పత్తి పెరగడం ఎంతైనా హర్షించవలసిన విషయం. దిగుమతులు అసలే అవసరం కాకుండా పోవుగాని, వాటిని "బఫర్ సర్వాలు"గా వినియోగించుకునే అవకాశం కలుగుతుంది.

అయితే, పంటలు పుష్కలంగా పండిన మాత్రాన ప్రయోజనం లేదు. కొగితాల పై లెక్కలతో కడుపులు నిండవు. పండిన ధాన్యం మార్కెట్టులోనికి విరివిగా రావాలి. దాని ప్రభావం ధరల తగ్గుదల రూపంలో కనబడాలి. దేశంలో అన్ని ప్రాంతాలకు ధాన్యం సరఫరా సక్రమంగా జరగాలి. అప్పుడే మనం పండిన పంటల లెక్కలను చూచి సంతోషించగలిగింది.

ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్ ధాన్యోత్పత్తిలో మిగులు రాష్ట్రమే. మనం కేంద్రం నుంచో, ఇతర రాష్ట్రాలనుంచో గింజలు తెప్పించుకోనక్కరలేదు. కాని, జరుగుతున్న దేమిటి? రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో, కోస్తా జిల్లాలలో కూడా కొన్ని తాలూకాలలో అనావృష్టి కారణంగా దుర్భిక్షం తాండవిస్తున్నది. ప్రజలు తిండిగింజలకు మొహంవాచిపోతున్నారు. కారణం ఏమిటి? ధాన్యం సరఫరా, సప్లయిలలో లోపంవల్ల కాదా?

మొత్తం దేశంలో పంటలు సంతృప్తికరంగా వున్నప్పటికి సరఫరా లోపంవల్ల తరుగు రాష్ట్రాల బాధ తలాగే మిగిలిపోతే ప్రయోజనం ఏముంది? అలా జరగకుండా కేంద్ర ప్రభుత్వం జాగ్రత్త పడుతుందా?

"డాక్టర్ త్రిదోష సేన్"

వెనకటి కొక నాటకంలో గయునిపాత్ర ధరించిన కొత్త నటుడు కంగారుపడి గజగజ వణుకుతూ "నే...నె...నా...దరా!" అన్నాడట. దీనితో నారద పాత్రధారి మరింత గాబరాపడి "భయపడకు! గయుడు వలదు!" అన్నాడట.

మొన్న లోకసభలో విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ పడిన కంగారు చూస్తే పెకథ జ్ఞాపకం వస్తుంది. డాక్టర్ సేన్ స్వతంత్రపార్టి సభ్యులను "స్వరాజ్య సభ్యులు"గా పేర్కొన్నారట. స్వతంత్రపార్టీవారి "స్వరాజ్య" పత్రిక జ్ఞాపకం వచ్చింది కాబోలు. ఆ తర్వాత ప్రాంక్ అంథొనీని అంథొనీ ఈడెన్ అని పేర్కొన్నారట. మరి ఆ మాజీ బ్రిటిష్ ప్రధాని ఎందుకు జ్ఞాపకం వచ్చాడో?

డాక్టర్ సేన్‌గారికి కంగారు కొంచెం ఎక్కువగానే వున్నటుంది. రాజ్య సభలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంలో కూడా ఆయన కంగారు తిన్నారని చెబుతారు. ప్రమాణ స్వీకారం కాగానే, వెళ్లి కూర్చోబోయారట. కాదు, రిజిష్టరులో దస్కతు చేసి కూర్చోవాలని చెప్పగా, దస్కతు చేసి వెళ్లి కూర్చోబోయారట. చైర్మన్‌తో కరచాలనం చేయాలని చెప్పగా మళ్లీ వెనక్కివచ్చి, కరచాలనం చేసి, వెళ్లి కూర్చోబోయారట. అలాకాదు, చైర్మన్‌కు వెనుకనుంచి వచ్చి కూర్చోవడం సంప్రదాయమని చెప్పేసరికి, మళ్లీ వెనక్కివచ్చి, చైర్మన్‌ను చుట్టుపట్టివచ్చి కూర్చున్నారట. ఇవంతా చూస్తున్న ఒక సభ్యుడు "మన విద్యామంత్రి మూడు తప్పులు చేశారు. కనుక డాక్టర్ త్రిదోషసేన్ అంటే బాపుంటుందేమో" నని చమత్కరించారట.

వ్యక్తిగతంగా అయన కంగారుపడినప్పటికి ఎవరికేమి నష్టంగాని, ప్రాంతీయభాషలలో ఉన్నత విద్యాబోధన పేరుతో డాక్టర్ సేన్ సృష్టిస్తున్న గందరగోళం దేశానికి బాధగా వుంది.

ఢోలాందోళన స్థితిలో మిశ్రమ మంత్రివర్గాలు

సంకీర్ణ సభ్యుల పార్టీల ఫిరాయింపుతో పశ్చిమ బెంగాల్, హరియానా, పంజాబ్‌లలో ఒక విధమైన క్లిష్ట పరిస్థితి ఏర్పడింది. ఇది రాజకీయ సమస్యలకు తోడు రాజ్యాంగ సమస్యలను కూడా సృష్టించింది. బెంగాల్, పంజాబ్‌లలో పార్టీ ఫిరాయింపు చేసినవారిలో ఏర్పడిన మంత్రివర్గాలు ఒక వేళ పడి పోయినప్పటికి వాటి సృష్టించిన రాజ్యాంగ సమస్యలు మాత్రం అలాగే వుంటాయి.

పార్టీ ఫిరాయింపు అంటే సభ్యుడొకడు పన్న నూట ఒకసారి ఇది అలవాటు అయితే, ఇక దానికి అంతులేదు. నాలుగు జనరల్ ఎన్నికల తర్వాత ఇది మనకు అనుభవమైనదే. గతంలో కొందరు శాసనసభ్యులు పార్టీలు మారినంటే అది ఇంత విస్తృతమైనదిగా లేదు. అప్పుడప్పుడు సిద్ధాంత భేదాల వల్లను, కొద్దిమంది ఎదవి వ్యామోహం వల్లను అలా జరుగుతూ వుండేవి. ఇప్పటిదానికి, అప్పటిదానికి సంబంధమే లేదు.

కాంగ్రెసునుంచి పార్టీ ఫిరాయింపులు జరిపితే రామ ముఖ్యమంత్రులుగా కొనసాగిన కొందరు కాంగ్రెసు వాదులకు ఆశ కలిగింది. అలాంటప్పుడు కాంగ్రెసు ప్రభుత్వాలు ఎలా ఎదిగొట్టామన్న పేరేకాక, తాము మంత్రులమవు కూడా కావచ్చు నని ప్రతిపక్షాల వారిలో కలిగిన ఆశే ఇందుకు దోహదం చేసింది. ఈ పార్టీ ఫిరాయింపులవల్ల ఈ సమయానికి మనం ఆలోచించిన రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాలు, మూడు రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడినట్లయింది.

రాజస్థాన్ ఆదర్శం

ఈ వ్యాధి ముందు రాజస్థాన్‌లో కలవచ్చింది. కాంగ్రెసు నుంచి చాలామంది తమపైపు చేరారని, అందువల్ల తాము మెజారిటీలో వున్నామని సర్కారీ ప్రతిపక్షాలవారు అనగా, అతరువాత కొందరు సభ్యులను ప్రతిపక్షాలవారు అపహరించారని కాంగ్రెసు వారించింది. రాజస్థాన్‌లో పార్టీమారిన వారు పేరున్నవారేమీ కాదు.

కాని, పెద్ద మార్పు మార్వాడీ మొదటగా జరిగింది హరియానాలో. రావు బిరేంద్రసింగ్ తన వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు మంది కాంగ్రెసు నుంచి చీలిపోయి, ప్రతిపక్షాలతో చరి ముఖ్యమంత్రి అయ్యారు. ఇక యు. పి., మధ్యప్రదేశ్, బిహార్, పశ్చిమ బంగాలలో చరి హరియానా అనుసరించడంలో నడిచాయి. ఈ పార్టీ ఫిరాయింపులకు అల్లా ఒకవరి రాష్ట్రం ఎండాలి.

ఈ జబ్బు సోకకుండా కుదిరాయి కేరళ, ఆస్సాం, అంధ్ర, ఒరిస్సా, మహారాష్ట్ర, మైసూరు, హిమాచల్‌ప్రదేశ్, త్రిపుర, కాశ్మీర్ రాష్ట్రాలు తప్పించుకున్నాయి.

మొత్తంమీద అన్ని రాష్ట్రాలలోను 200 మంది శాసనసభ్యులు పార్టీలు మారారు. వీరిలో కొందరు ఒకసారి కంటె హెచ్చుసార్లే ఈ పని చేశారు. వీరిలో 117 మంది మొదట కాంగ్రెసు టిక్కెట్టుపై ఎన్నికైనారు. కాంగ్రెసేతర పక్షాలలో కలిసి మంత్రి వర్గాలను పంచుదామనుకున్న పుష్కలమైన కొందరు మంత్రి పదవులు ప్రలోభం తప్పుచున్నాయి. అందువల్ల కాంగ్రెసేతర పక్షాలు అనేకమంది సభ్యులను ఎత్తుకుపోవడం జరిగింది. ఇందువల్ల ఎన్నికలకు పోకుండా కుదిరాయి కేరళ, ఆస్సాం, అంధ్ర, ఒరిస్సా, మహారాష్ట్ర, మైసూరు, హిమాచల్‌ప్రదేశ్, త్రిపుర, కాశ్మీర్ రాష్ట్రాలు తప్పించుకున్నాయి.

శ్రీ కాత్యాయన్

బాగానే మొత్తం ఎదురైన రాష్ట్రాలలో ఎదురైన రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెసు రహిత మంత్రివర్గాలలో నాలుగు రాష్ట్రాలలో యువ నాయకుడైన శ్రీ హరియానా, మణిపూర్‌లలో అధికారాన్ని కోల్పోయింది. మొదటి మూడు రాష్ట్రాలలోను వీరివారైన కాంగ్రెసు నాయకులు మంత్రివర్గాలను స్థాపించారు. మణిపూర్‌లో రాష్ట్రపతి పరిపాలన ప్రారంభించింది.

పోతే, కాంగ్రెసేతర వాదులు ఆరు రాష్ట్రాలలో పేరుకు పశ్చిమ బంగాల, ఒరిస్సా, పంజాబ్, బిహార్, మధ్యప్రదేశ్, తమిళనాడులలో — మంత్రివర్గాలను ఏర్పరిచారు. విచిత్రమేమంటే కాంగ్రెసునుండి రాజీనామా చేసిన నాయకులు హరియానా యు. పి. మధ్యప్రదేశ్‌లలో కాంగ్రెసేతర మంత్రివర్గాలను ఏర్పరిచారు కాని, ఇప్పుడు హరియానాలో కాంగ్రెసేతర మంత్రివర్గం ఎదురోయింది. అక్కడి రాష్ట్రపతి పరిపాలన వచ్చింది. పశ్చిమ బెంగాల్, పంజాబ్‌లలో కాంగ్రెసునుండి అనేకులైన ప్రతిపక్షాలు ఏర్పడ్డాయి.

ఇదిగాక మరో దిక్కు — మొదట రాజస్థాన్‌లో ప్రారంభమైనట్లు అక్కడి కాంగ్రెసులో ప్రతిపక్షాలకు సమానంగా స్థానాలుండేసరికి, కాంగ్రెసు మధ్యనుండి ఇద్దరు ఇద్దరు ఉపముఖ్యమంత్రులు ఏర్పడ్డారు. పరోక్ష సంకీర్ణప్రభుత్వాన్ని కూడా లాక్షణికమంత్రి వర్గాన్ని ఏర్పరిచింది. ఇందువల్ల కాంగ్రెసేతర పక్షాలు ప్రలోభం తప్పుచున్నాయి. అందువల్లనే, తమ శాసనసభ్యులను ఎత్తుకుపోవడం జరిగింది. అలోచన వ్యతిరేకతలు మంత్రివర్గం ఏర్పడింది కాని, ఆ మంత్రివర్గం ఎన్నికలకు పోకుండా కుదిరాయి. ఇప్పుడు కాంగ్రెసేతర పక్షాలు ప్రలోభం తప్పుచున్నాయి. అందువల్లనే, తమ శాసనసభ్యులను ఎత్తుకుపోవడం జరిగింది. మొత్తంమీద దేశంలో కాంగ్రెసు ఎదిరించి ఈ పక్షాలలో కాంగ్రెసు దెబ్బతింది. ఎందువల్లనంటే స్వతంత్రపార్టీ, జనసంఘం, ఇండియా డెంటు శాసనసభ్యులతో పాటు మొత్తం 18 మంది శాసనసభ్యులను అది తన వైపు లాక్కున్నది.

హరియానాలో చరి ఘోరం. మొదట అక్కడ కాంగ్రెసు మంత్రివర్గాన్ని స్థాపించింది. పక్షంరోజులలో పదముగ్గురు కాంగ్రెసు శాసనసభ్యులు పార్టీలు ఫిరాయించారు. వీరిలో కొత్తగా స్వీకరించిన ఎమ్మెల్యే రావు బిరేంద్రసింగ్ కూడా వున్నారు. కర్మ ప్రభుత్వం ఎదిరోయి, వీరేంద్ర సింగ్ ప్రభుత్వం ఏర్పడింది.

అయితే, అంతటితో ఆ రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులు ఆగలేదు. అప్పటి నుంచి కాంగ్రెసు వదులు ప్రతిపక్షాల పార్టీలు మారుతున్నారు. ఏడు నెలలలో 38 మంది శాసనసభ్యులు పార్టీలు మార్చారు. వీరిలో కొందరు ఒకసారికంటె హెచ్చుసారు మారినవారు మూడు సార్లు నాలుగుసార్లు మార్చారు. వీరికి మంత్రి పదవులు ఆశ పెడుతున్నారు. ఈ ఫిరాయింపులతో పడుగు తిరోయిన గయ్యాళి చివరికి రాష్ట్రపతి పాలనకు అర్థించవలసి తప్పలేదు.

యు. పి లో జనరల్ ఎన్నికల తర్వాత 199 మంది కాంగ్రెసు శాసనసభ్యులు, పదహారు మంది ఇండిపెండెంట్ల సహకారంతో శ్రీ సి. బి. గుప్తా నాయకత్వాన మంత్రివర్గాన్ని నిర్మించారు. ఎదవి అలించక శ్రీ చరణ్‌సింగ్ పదహారు మందితో కాంగ్రెసును వదలి బయటికి పోయి, కాంగ్రెసేతర పక్షాలతో మంత్రివర్గాన్ని స్థాపించారు. అయితే, కొన్నాళ్ల రాజ్యసభ మెజార్టీని ఎన్నికలలో కాంగ్రెసుకు మెజారిటీ వున్నట్టు అప్పుడప్పుడు కనరూపత పోతూ వచ్చింది.

అలాగే బిహార్ పరిస్థితి కూడా బాగాలేదు. అక్కడ మహామాయా ప్రసాద్ సిన్హా నాయకత్వాన కాంగ్రెసేతర మంత్రివర్గం ఏర్పడింది కాని శ్రీ మండల్ నాయకత్వాన ఎస్. ఎస్. పి. సభ్యులు కొందరు బయటికి వెళ్ళి కోసిల్ పార్టీ అనే పార్టీ స్థాపించారు. అంతేకాదు, కాంగ్రెసు, మండల్ పార్టీ కలిసి ఒక పార్టీగా ఏర్పడాయి. ఇప్పుడు శ్రీ మండల్ నాయకుడైనాడు.

ఈ విధంగా పంజాబ్, మధ్యప్రదేశ్ మంత్రివర్గాలు ఏ విధమైన గతి పడిపోతుందో తెలియదు. ఈ అనిశ్చిత స్థితికి కారణం పార్టీల ఫిరాయింపే. ఇది మన ప్రజాస్వామ్యానికి ఒక ప్రమాదాన్ని తెచ్చిపెట్టింది.

కలకత్తాలో బాష్పవాయు ప్రయోగం

16 మంది అరెస్టు

కలకత్తా, డిసెంబర్ 7— రెండు ప్రత్యర్థివర్గాల ఎదురుకాలను చెదరగొట్టడానికి ఆదివారం సాయంత్రం దీర్ఘ ప్రాంతంలో పోలీసులు పెక్కు బాష్పవాయు గుండ్లు ప్రయోగించారు.

ఆ ప్రాంతంలోని ఒక కాలేజికి చెందిన విద్యార్థులు రోడ్డుపై అడ్డంపెట్టిన కర్రలను తొలగించడానికి ప్రయత్నించారు. ఆ ప్రాంతం ప్రజలు అడ్డు తగలడంవల్ల తగాదా వచ్చి నట్టు పోలీసులు తెలియజేశారు.

వాగ్వివాదం జరిగి రాళ్ళు, ప్రేలుడు సామగ్రి విసరుకొన్నట్టు పోలీసులు తెలియజేశారు.

రాళ్ళు విసరడంవల్ల 12 మంది పోలీసులు గాయపడ్డారు.

ఈ సంఘటన సందర్భంగా 16 మందిని అరెస్టు చేశారు.

ఢిల్లీకి వెయ్యిమంది జనసంఘం వలంటీర్లు

అలహాబాద్, డిసెంబర్ 7— లోకసభలో అధికార భాషా (సవరణ) బిల్లును వ్యతిరేకించడానికి తమ రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులను ఉపసంహరించుకోవడానికి వలంటీర్లను ఢిల్లీ పంపాలని ఉత్తర ప్రదేశ్ జనసంఘం శాఖ నిర్ణయించింది.

ఇందుకు వలంటీర్లను పంపవలసిందిగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు ఆదేశాలు పంపడం జరిగిందని రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ హరీష్ చంద్ర శ్రీ వాస్తవ ఒక ప్రకటనలో తెలియజేశారు.

కొందరు అన్నట్లే ఢిల్లీ ఇమిందిదేకాదని, ఈ వలంటీర్లు అవసరమైతే పార్లమెంటు సభ్యులు ఇంటింటికి ఎలక్టరేట్ జరపగల రని అతను తెలియజేశారు.

వార్తలలోనివ్యక్తి

బీహార్ మాజీ గవర్నర్

శ్రీ ఎం. ఏ. అయ్యంగార్



మొన్న నవంబర్ 30 వ తేదీన బిహార్ గవర్నర్ పదవికి రాజీనామా చేసిన శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ ఈమధ్య వార్తలలోకి ఎక్కువమేరకు వచ్చారనే వ్యక్తిగా కనిపిస్తారు.

"కేంద్రంలోని నాయకత్వం చెప్పినట్టు వింటే, నేను గవర్నర్ పదవిలో మరి పదిహేనేళ్ళు వుండేవాడిని. వారి మాట వినకపోవడంవల్లనే నన్ను తొలగించవలసి వస్తున్నదని అయన అన్నమాటలు అయన విర్రికత్వాన్ని వెల్లడిస్తున్నాయి.

మొత్తంమీద శ్రీ అయ్యంగార్ తన అంతర్మథనం ప్రబోధానుసారం వ్యవహరించినందువల్లనే కాబోలు ఆయన కేంద్ర మంత్రివర్గం కొనసాగుతున్న బీహార్ గవర్నర్ పదవినుంచి విరమించవలసి వచ్చింది.

శాసనసభ్యుడు కాకుండా ఆరు మాసాలు మంత్రిగావుండి దివంగత రాజీనామా చేసి తిరిగి కాంగ్రెసు ప్రోద్బలంతో శ్రీ బి. ఏ. మండల్ ముఖ్యమంత్రి కావలసినప్పుడు ఆ పదవులంటి తన కాంగ్రెసేతర మంత్రి పదవిని శ్రీ అయ్యంగార్ సమర్పించి, ప్రత్యేకంగా స్థానిక కాంగ్రెసు నాయకులు అగ్రహానికి, పరోక్షంగా కేంద్ర నాయకత్వం అసంతృప్తికి గురైనారన్నది విదితం.

విస్పష్టీకరంగా, నిర్మొగమాటంగా, నిర్భీకంగా మాట్లాడ్డానికి వ్యవహరించడానికి శ్రీ అయ్యంగార్ మొదటినుంచి పేరు పొందారు.

లోకసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌గా వున్నప్పుడే అయన తన నిష్పాక్షికత్వాన్ని, నిర్భీకత్వాన్ని చాటుకుంటు వున్నారు.

1948 ఏప్రిల్‌లో సంతసంస్థానపు విలీనం జరుగుతూ పార్లమెంటులో ఆయన చేసిన మహోపన్యాసం ప్రధాని నెహ్రూను అలరించింది. దీనికి ఆ తర్వాత అయన డిప్యూటీ స్పీకర్ కావడానికి ఈ సన్నివేశమే హేతువుగా తోస్తుందంటే చెప్పాలి. అయన లోకసభ స్పీకర్‌గా వున్నప్పుడు తన తరువాత ఆ పదవిని అధిష్ఠించేవారికి రాలు.

అదర్శప్రాయంగా పెక్కు తీర్పులు ఇచ్చారు. ఆ తీర్పులను ఉదాహరణలుగా పేర్కొన్నారు.

శ్రీ అయ్యంగార్ విద్యార్థుడిగా తిరువిడి వెంకటేశ్వరుడు. మద్రాసు యూనివర్సిటీలో న్యాయవాద పట్టా పొంది అయన న్యాయవాదిగా మంచి పేరు సంపాదన వున్నప్పుడు ఆరోగ్యానుసారం తిరువిడి కార్యక్రమాలలో పాల్గొంటూ అయన రాజకీయ రంగంలో ప్రవేశించి, చిత్తూరు మునిసిపల్ కౌన్సిల్‌కు ఎన్నికైనారు.

తరువాత అయన 1946 లో భారత రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగా ఎన్నికఅయి దాని సారథ్య సంఘంలో ప్రముఖ పాత్ర వహించారు.

శ్రీ అయ్యంగార్ 1962 మేలో బీహార్ గవర్నర్ పదవిని స్వీకరించారు. అయన ఇంగ్లీషులో మంచివక్త. తెలుగు, తమిళ భాషలలో కూడా అనర్గళంగా ప్రసంగించగలరు. అయన తెలుగు ఉపన్యాసం చక్కని ఉపమానాలతో, హాస్యోక్తులతో, కొంచెం చిమాడాలతోనూ సమంగా వుంటుంది. శ్రీ అయ్యంగార్ సంభాషణలలో హాస్యం చిప్పిడుతూ వుంటుంది.

శ్రీ అయ్యంగార్ వయస్సు 76 సంవత్సరాలు.

పంజాబ్ విధానసభ డిప్యూటీ స్పీకర్ ఎన్నిక

పోటీచేయడానికి కాంగ్రెసు నిర్ణయం

చండీగఢ్, డిసెంబర్ 7— పంజాబ్ విధానసభ డిప్యూటీ స్పీకర్ ఎన్నిక రేపు ఎమిదవ రోజున జరుగుతుంది.

డాక్టర్ జగజీత్‌సింగ్ మంత్రి కావడంతో రాజీనామా చేయడం ఈ ఎన్నిక జరుగుతున్నది.

ఈ ఎన్నికకు పోటీచేయడానికి కాంగ్రెసు నిర్ణయించుకొన్నది.

స్వతంత్ర శిక్షణ రాజ్యం ప్రతిపాదన

హిందియారా గ్రూప్ వ్యతిరేకత

అమృతసర్, డిసెంబర్ 7— ఇండియన్ యూనియన్‌లో వ్యయం నిర్వహణ ప్రతిపత్తి గల శిక్షణ రాజ్యం ఏర్పాటు చేయాలనే అకాలీదళ్ (మాస్టర్ గ్రూపు) కార్యవర్గం తీర్మానాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు అకాలీదళ్ బరియారా గ్రూప్ ప్రధాన కార్యదర్శి సర్దారీ అర్జున్‌సింగ్ బరియారా విస్పష్టం చేశారు.

వ్యయం నిర్వహణ ప్రతిపత్తికం ప్రాంతం ఏర్పాటును తమ వర్గం బలపరచదని శ్రీ బరియారా విలేకరులతో చెప్పారు.

బొంబాయి వద్ద 33 లక్షల విలువైన వెండి స్వాధీనం

బొంబాయి, డిసెంబర్ 7— ఇక్కడికి సమీపాన్నుంచి తాజాలో పన్ను కస్టమ్ అధికారులు ఒక లారీనుంచి 33 లక్షల రూపాయల విలువైన వెండిని స్వాధీనం చేసుకున్నారు.

కస్టమ్స్‌కొక సమాచారం అందగా అడ్డగించి అక్రమంగా రవాణా చేస్తున్న వెండిని పట్టుకున్నారు. ఈ సందర్భంలో అర్జునిని అరెస్టు చేశారు.

"తింగి రూకపిలువ తగ్గింపు జరగబోదు"

అట్టి పరిణామం సంభవిస్తే తాను రాజీనామా ఇవ్వగలనని ఉపప్రధాని ప్రకటన

ఈ సమస్యపై ప్రభుత్వంలో భిన్నాభిప్రాయాలున్నట్టు వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 7— రూపాయి విలువను తిరిగి తగ్గించవలసివస్తే తాను రాజీనామా చేయగలనని ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడు లోకసభలో పేర్కొన్నారు.

రూపాయి విలువ తగ్గించడం మరిదా అమెరికా ప్రెసిడెంటు ఆర్థిక మేరకు చర్చలు సమస్యలు సమయంలో పెనవేసుకొన పరిణామంతో ఈ సంవత్సరం మనకు లభించే విదేశ సహాయం కొంత లగ్గవచ్చునని అయన అన్నారు. ఎంత మేరకు కోత పడింపు జరుగుతుందో తరువాత తెలియవచ్చునని అయినా కొన్ని లక్షల డాలర్ల మేరకు తగ్గింపు వుండవచ్చునని కూడా అయన అన్నారు.

"విదేశీ సహాయం తగ్గినంతగా లేకపోవడం సమస్యా నాల్గవ ప్రణాళికను ప్రభావితం చేయనదని హామీ కలుగుతుంది. ప్రణాళికను పూర్తిగా నిజమైనదిగా కాదని శ్రీ దేశాయ్ అన్నారు. దేశంలో వనరుల సమీకరణను సంబంధించి ఇప్పుడు తలపెట్టడం దృష్ట్యా నాల్గవ ప్రణాళికను పూర్తిచేయడం జరగలేదని ఉపప్రధాని వివరించారు.

ప్రభుత్వరంగంలోని పరిశ్రమల విస్తరణపై అమెరికా నుంచి అట్టిసలహా రాలేదని శ్రీ దేశాయ్ తెలిపారు.

శ్రీ వెంకటసుబ్బయ్య అడిగిన ప్రశ్నకు శ్రీ దేశాయ్ జవాబుగా దేశం స్వయం సమృద్ధిని సాధించాలన్నదే ప్రణాళిక సారంలో వ్యక్తమవుతున్నదని, వచ్చే ఎనిమిది ఏడు సంవత్సరాలలో అదనపు చెల్లింపులు అవసరమని అన్నారు.

వస్తుకొనుగోలు యోగ్యతలు తగ్గడంతో ఎగుమతి ప్రోత్సాహం పథకానికి అంతరాయం కల్పించిన పరిస్థితి విషమించి అని ప్రశ్నించగా, శ్రీ దేశాయ్ జవాబు చెబుతూ అలాంటి పరిస్థితి నిజం కలదు అన్నారు. సంవత్సర గడువులో ఎగుమతులు కొనసాగిస్తే మరుసటి సంవత్సరం లభిస్తుందని, కొన్ని ప్రాంతాలు వాడి కావడంతో కొన్ని సంస్థలు మూసివేస్తున్నాని శ్రీ దేశాయ్ అన్నారు.

నిత్యావసర వస్తువుల దిగుమతికి విదేశ సహాయ ద్రవ్యం వినియోగించుకోవడంలో ఎలాంటి విజయాలని శ్రీ దేశాయ్ అన్నారు. దీనిలో లభించిన మినహాయింపులు, మంత్రాలను, యంత్రాలు ఎదిగాలను, ఆహార ధాన్యాలను విదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసివస్తున్నదని అన్నారు.

పెత్తందారు "కత్తి యుద్ధం"

విజయవాడ సమీపంలో కారుప్రమాదం

ఇద్దరు విదేశీయుల మృతి: మరి ఇద్దరికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" వార్త)

విజయవాడ, డిసెంబర్ 6— ఎలకేపాడు వద్ద నేటిమధ్యాహ్నం జరిగిన ప్రమాదంలో ఇద్దరు విదేశీయులు మరణించారు. మరి ఇద్దరికి తీవ్రమయిన గాయాలు తగిలాయి. వారిని విజయవాడ ఎక్రుత్వ అసుపత్రిలో చేర్చారు.

మరణించిన యువతీ, యువకుడు ఆస్ట్రేలియా దేశానికి చెందినవారని తెలియవస్తోంది. అదే వ్యాన్లో మరికొందరున్నారు. ఇద్దరికి తీవ్రమయిన గాయాలు తగిలాయి. మరికొందరికి స్వల్పంగా గాయాలు అయినట్లు తెలియవచ్చింది.

ప్రమాదవివరాలు

ఎలకేపాడు శివరామకృష్ణ ఇంజనీరింగ్ కర్మాగారానికి రెండు వర్గాలకు మధ్యలో 276 మైలురాయి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది.

యువతి శవం గాయాలతో రోడ్డుప్రక్కనే పడివుంది. యువకుని శవం వ్యాన్లోనే వుండిపోయింది. చనిపోయిన వ్యక్తుల భార్యాభర్తలైనా వుండవచ్చు. యువకుని వయస్సు 30 సంవత్సరాలు. యువతికి 25 సంవత్సరాల వయస్సు వుంటాయి.

ఏలూరు పోయే బస్సు దొరకని కారణంగా రామవరప్పాడు సమీపంలో విదేశీయులు మద్రాసు నుంచి ఏలూరు వచ్చుతున్నారు. తంతి తపాలా శాఖకు చెందిన ఒక పోస్టల్ వ్యాను ఎక్కి వస్తున్నారు. ఎలకేపాడు పరిసరాలలో ఆ వ్యాన్ ఒక చెట్టుకు ఢీకొని బల్లకిందులైంది. డ్రైవరుకు గుర్తుతెలియని వ్యక్తులను గ్రామస్థులు విజయవాడ ఎక్రుత్వ అసుపత్రికి చేర్చారు.

ప్రమాదం జరిగిన అందిన తదుపరి తాలూకా స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. కృష్ణారావు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ సుదర్శనరావు ఎమ్మార్ స్థలానికి చేరి దర్యాప్తు ప్రారంభించారు. ట్రైనరు పోలీసుల అదీనంలో వున్నాడు.

బ్రిటిష్, ఇండియా కార్పొరేషన్ నిర్వహణ

కేంద్రప్రభుత్వం చేపట్టాలని రాజ్యసభలో పలువురి అభ్యర్థన

న్యూఢిల్లీ, డిసెంబర్ 7—

"బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్" యాజమాన్యాన్ని కేంద్రం స్వీకరించాలని ప్రస్తుతం దానిని నిర్వహించే బజోరియాల షేరును ప్రభుత్వం కొనాలని నేడు రాజ్యసభలో పలువురు కోరారు.

ఆర్థికంగా లాభదాయకం కాదుకాబట్టి ఈ కార్పొరేషన్‌ను స్వాధీనం చేసుకునే విషయంలో కేంద్రం త్వరపడి దిలపడం లేదని పార్లమెంటు వ్యవహారాల శాఖామంత్రి శ్రీ ఎ. డి. అలీ అహమ్మద్ తెలిపారు.

ప్రభుత్వ ము. జనిలిఫీమా కార్పొరేషన్, యూనిక్ ఇన్సు అపీ ఇండియా ఇన్సురెన్స్ 39 శాతం షేర్లను కలిగి ఉన్నాయని బజోరియా ఆయన సమీప బంధువులు 41 శాతం షేర్లను కలిగి ఉన్నారని పార్లమెంటు వ్యవహారాల శాఖామంత్రి వివరించారు. బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని. 1962లో న్యాయ నైపుణ్యాలు లేదా అలి శ్రీ ఎం. వి. భగ్నవా అడిగగా అవునని శ్రీ అలీ అహ్మద్ అంగీకరించారు.

అప్పుడు ఈ అంశాన్ని ప్రభుత్వం పరిశీలించి ఇది అధిక వ్యయంతో కూడుకొన్న వ్యవహారమని శెలవిచ్చింది. అదేవిధంగా ప్రభుత్వం అమోదంతో దీని డైరెక్టర్లను కొందరిని నియమించాలన్న ఏర్పాటు చేయబడింది అయిన తెలిపారు.

శ్రీ శాంతిభూషణ్ షేనేజింగ్ డైరెక్టర్ వద్దనే యాంచే విషయమై నవంబరు 25వ తేదీన వాణిజ్యమంత్రిని శ్రీ బజోరియా, శ్రీ రాజేశ్వరి శాంతియు కలువలేదా? అని భార్గవా ప్రశ్నించారు.

వాణిజ్యమంత్రిని వారు కలవినమాట నిజమేనని, అయితే ఆ సమావేశం వివరాలు తమకు తెలియలేదని ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ అన్నారు.

బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్‌లో సమానవాటాలను ప్రభుత్వం కలిగి వుండడంపై మాజీ కంట్రోలర్, ఆడిటర్ జనరల్ శ్రీ వి. కె. రాయ్ వ్యతిరేక అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేదా? అని శ్రీ కృష్ణకాంత్ ప్రశ్నించారు. అయితే బదిలీపరమణ త్యాగ బి. ఐ. సి. లో డైరెక్టరుగా ఎలా నియమించ బడినారని అడుగగా ప్రభుత్వ అమోదంతో ఆ నియామకం జరిగిందని అలీ అహ్మద్ తెలిపారు.

బజోరియా, శాంతియా, ఆస్తుల విదార్ణకు ఒక కమిటిని వేయాలన్న రాజ్ నారాయణ్ సూచనను పార్లమెంటరీ వ్యవహారాల శాఖామంత్రి అంగీకరించలేదు.

జంట నగరాలలో విద్యార్థుల సమ్మె కొనసాగింపు

20 మంది నిర్బంధం

("ఆంధ్రజ్యోతి" వార్త)

హైదరాబాద్, డిసెంబర్ 7— ట్యూషన్ ఫీజును ప్రభుత్వం తగ్గించినప్పటికి, సమ్మె విరమించవలసినదిగా విద్యార్థి కార్యాచరణ సంఘం విన్న రాత్రి విజ్ఞప్తి చేసినప్పటికి, జంట నగరాలలో నేడుకూడా పెద్ద ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సమ్మె కొనసాగించారు.

అర్. టి. సి. బస్సులపై రాళ్ళు రువ్వడం సంఘటనలు కూడా వున్నవి. ఈ సందర్భంలో ఆరు బస్సులకు నష్టం వాటిల్లినది. 20 మందిని కస్టడీకి తీసుకొన్నారు.

విద్యార్థి కార్యాచరణ సంఘం విజ్ఞప్తిని తిరస్కరించి సమ్మె కొనసాగిస్తున్న విద్యార్థులు తమకు ప్రత్యేక కార్యాచరణ సంఘం కలవని అది జిల్లా విద్యాశాఖాధికారి సమక్షంలో ఏర్పడినదని పేర్కొన్నారు.

తెలంగాణాలో పెద్ద ప్రాంతాలలో విద్యార్థులదౌర్జన్యపర్వాలు జరిగినట్లు వార్తలు అందుతున్నవి.

ఆదిలాబాద్ జిల్లా పిర్కల్‌లో వున్న విద్యార్థులు ఒక బస్సు మీద రాళ్ళు విసిరి అద్దాలు పగులగొట్టారు. ఇదేవిధంగా ఎర్రగడ్డ వద్ద కూడా పోలీసులు జోక్యంవల్ల అది విఫలమైనది. ఆ తర్వాత ఒక కిరాణా దుకాణానికి నిప్పు పెట్టారు. ఒక వస్త్రాలయాన్ని లూటీ చేశారు.

విద్యార్థులు ఒకసైకిలు తగులబెట్టారు. వీధి దీపాలను పగులగొట్టారు. లారీలపై కూడా రాళ్ళు రువ్వారు.

ఇంతవరకు కర్నూలులో 17 మంది విద్యార్థులను కస్టడీలోకి తీసుకొన్నారు.

ఆదిలాబాదులోను, వరంగల్లు పట్టణం మినహా వరంగల్ జిల్లాలో పెద్ద స్కూళ్ళను సమ్మె కొనసాగుతున్నది.

కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంటలో రెండు ఆర్. టి. సి. బస్సులకు నష్టం వాటిలినది.

మెదక్ జిల్లాలోని దుబ్బాకలో ఏడుగురు విద్యార్థులను కస్టడీకి తీసుకొన్నారు.

నల్గొండ జిల్లా అంతట పాఠశాలను మూసివేశారు.

ఖమ్మం జిల్లాలో కూడా సమ్మె శాంతియుతంగా జరుగుతున్నది. అయితే గోదికి వల్లి విద్యార్థులు మాత్రం గత మంగళవారం నాడు ముఖ్యమంత్రి గిడ్డి బొమ్మను తగులబెట్టారు.

తెలంగాణా విద్యార్థుల సమ్మె విరమణ

హైదరాబాద్, డిసెంబర్ 6— తెలంగాణా విద్యార్థులు గత పది రోజులుగా చేస్తున్న సమ్మెను విరమించారు.

ఫ్రీ స్కూల్ విద్యార్థుల కార్యాచరణ సంఘంవారు నేటిరాత్రి ఒక ఎత్రికా ప్రకటన చేస్తూ తెలంగాణాలోని విద్యార్థులందరు నేటి నుంచి తరగతులకు హాజరుకావాలని విజ్ఞప్తిచేశారు.

డాక్టర్ కె. ఎల్. రావు నాగార్జునసాగర్ పయనం

హైదరాబాద్, డిసెంబర్ 7— కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు తిరుపతి వచ్చి కారులో నాగార్జునసాగర్ వెళ్ళారు.

ఆయన అర్థరాత్రి నుంచి విజయవాడలోనే వుండవలసి వచ్చింది. సాయంత్రం ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయి స్వాగతించబడుతారు.

11వ తేదీన విజయవాడ నుంచి ఇక్కడకు తిరిగివస్తారు. అదే రోజు సాయంత్రం విమానంలో ఢిల్లీ వెళతారు.

మలేసియాలో వంద మంది అరెస్టు

కౌలాలంపూర్, డిసెంబర్ 7— ఉత్తర మలేసియాలో ఇటీవల అల్లర్లకు కారణమని ఆరోపించబడిన అతివాద పార్టీలు, సమితి పద్నాలుగు కార్యాలయాలపై పోలీసులు దాడి చేసి వంద మందికి పైగా కార్యకర్తలను అరెస్టు చేశారు.

అరెస్టుకావడన వారిలో 16 మంది అతివాద లేబర్ పార్టీకి చెందినవారున్నారు.

[illegible] ఆరోపణ

వారియు ప్రయోజనాలు [illegible] కలుగుచున్నవి. [illegible] ఉపయోగపడినప్పుడు [illegible] ప్రాంతాల వారి మనస్సులలో ఎట్టి భయం అవసరం ఉండదని శ్రీ బావన్ అన్నారు.

మణిపూర్ అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీ బలం మరింత పెరుగుదల

ఇంఫాల్, డిసెంబర్ 7— యునైటెడ్ ఫ్రంట్ సభ్యులు మరి ఇద్దరు కాంగ్రెసు పార్టీలో చేరడంతో మణిపూర్ అసెంబ్లీలో కాంగ్రెసుపార్టీ బలం 20 కి పెరిగింది. శ్రీ ఎన్. అనన్, శ్రీ లాగ్జం తంబా సింగ్‌లు నేడు కాంగ్రెసులో చేరారు.

దీనితో ఇదివరకు పార్టీనుంచి చీలిపోయిన ముగ్గురు తిరిగి పార్టీలో చేరారు. మిగిలిన ముగ్గురు కూడా కాంగ్రెసు సభ్యత్వంకోసం దరఖాస్తుచేశారు. కాని ఈ విషయమై ఇంకా ఎట్టి నిర్ణయం గైకొనలేదు.

శ్రీ తంబాసింగ్ అక్టోబర్ 25 వ తేదీన రద్దుఅయిన యునైటెడ్ ఫ్రంట్ మంత్రివర్గానికి నాయకుడు.

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు కొయిరంగ్‌సింగ్ రేపు చీఫ్ కమిషనరును కలుసుకొని మంత్రివర్గం ఏర్పాటుకు తనకు అనుమతి నివ్వవలసిందిగా కోరతారు.

బొంబాయిలో రు. 40 లక్షల దొంగ బంగారం, రిస్టువాచీల పట్టివేత

బొంబాయి, డిసెంబర్ 6— బొంబాయి కస్టమ్స్ అధికారులు ఒక మోటారు నౌకలో 40 లక్షల రూపాయల విలువగల దొంగ బంగారం, చలిగడియారాలు పట్టుకొన్నారు. ఈ నౌకను పాకిస్తాన్ సిబ్బంది నడుపుతున్నారు.

ఈ నౌకను కస్టమ్స్ అధికారులు లాంచీ తరిమి పట్టుకొన్నది. ఆ నౌకలోని పాకిస్తాన్ సిబ్బందిలో ఏడు మందిని అరెస్టు చేశారు.

మహారాష్ట్ర-మైసూర్ సరిహద్దు సమస్య

అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 6— మహాజన్ కమిషన్ నివేదికపై మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు వివాదంపై ఆమోదయోగ్యమైన ఎత్తుకొన్ని రూపొందించడానికి అన్ని రాజకీయపక్షాల నాయకుల సమావేశం ఏర్పాటుచేయాలని ప్రభుత్వం సంకల్పించినట్టు కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోకసభలో చెప్పారు.

నాథ్‌పాయ్ అడిగిన ప్రశ్నకు అరగంటసేపు జరిగిన చర్చకు శ్రీ చవాన్ సమాధానం చెబుతూ, తుదకు దీనిపై పార్లమెంట్ ఒక నిర్ణయం గైకొనవలసివుంటుందని అన్నారు.

రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాలపై జాతీయ ప్రభుత్వం జోక్యం చేసుకోవలసి, సర్వత్రా ఆమోదయోగ్యమైన పద్ధతులు అవలంబించవలసి వుంటుందని శ్రీ చవాన్ అన్నారు.

రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాలపై జాతీయ ప్రభుత్వం జోక్యం చేసుకోవలసి, సర్వత్రా ఆమోదయోగ్యమైన ఎత్తుకొన్ని రూపొందించి వీటి తుది అమలు నిమిత్తం రాజకీయ పక్షాల నాయకుల సమావేశం ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోకసభలో చెప్పారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ డిసెంబరు అయిదవ తేదీన మాట్లాడుతూ అదికొత్త సూచనను శక్తి యుక్తులను కేంద్రీకరించాలని వ్యవహారాలకు పార్లమెంటులకు విజ్ఞప్తి చేశారు.

బెంగాల్ మంత్రివర్గంలో కాంగ్రెసు చేరిక సమస్య

కేంద్ర పార్లమెంటరీ బోర్డు "అతిత్వరలో" నిర్ణయంగైకొనాలని పి. సి. ఘోష్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ డిసెంబర్ 6—

రాష్ట్ర మంత్రివర్గంలో కాంగ్రెసు పార్టీ చేరే విషయంపై "అతిత్వరలో" ఒక నిర్ణయం గైకొనాలని కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు ఎత్తిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ నేడు విజ్ఞప్తి చేశారు

ముఖ్యమంత్రి పదవి స్వీకరించిన తర్వాత ఢిల్లీ మొదటిసారిగా వచ్చిన డాక్టర్ ఘోష్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ, తన మంత్రివర్గం కాంగ్రెసు శాసనసభ్యుల మద్దతుపై ఆధారపడి వున్నదని అన్నారు.

మంత్రివర్గంలో చేరవలసిందిగా తాను కాంగ్రెసు పార్టీని కోరుతున్నట్టు ఆయన చెప్పారు.

ఎత్తిమ బెంగాల్ శ్రేయస్సు దృష్ట్యా, పి. డి. ఎఫ్. మంత్రివర్గంలో కాంగ్రెసు పార్టీ చేరడం అవసరమని ఆయన ఉద్ఘాటించారు.

పెద్దఎత్తున సమ్మె చేయడం ద్వారా దైనందిన జీవితాన్ని స్తంభింప చేయాలన్న యునైటెడ్ ఫ్రంట్ విజ్ఞప్తిని రాష్ట్రంలో అధిక సంఖ్యాకులు కొట్టివేయనప్పటికి దౌర్జన్యంతోసహా ఏ పద్ధతుల ద్వారానైనా ప్రజాస్వామ్య వ్యవస్థను విచ్ఛిన్నం చేయాలన్న దృఢసంకల్పం గలవారు కొంతమంది కలరని ముఖ్యమంత్రి వివరించారు.

దాన్ని విరోధించడంలో అందరు తోడ్పడాలని భారత ప్రజలను ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో గందరగోళం సృష్టించడానికి విదేశ సహాయాన్ని కొడుతున్నట్టు ఆరోపించబడుతున్న లెఫ్ట్ కమ్యూనిస్టులపై నిషేధించడానికి మీరు సుముఖులేనా? అని ప్రశ్నించగా, అట్టి నిర్ణయాన్ని చేయవలసినది కేంద్రప్రభుత్వమేనని డాక్టర్ ఘోష్ సమాధానం చెప్పారు.

అల్లర్లు పుట్టించడానికి అతికూల కమ్యూనిస్టులు ఎత్తుకొట్టు రూపొందించినట్టు కొన్ని పైర్ ప్రభుత్వం పత్ర కలదని ఆయన అన్నారు. దేశద్రోహ కార్యకలాపాలలో పాల్గొన్నట్టు కనుగొనడం జరిగితే వారిపట్ల కఠిన చర్య గైకొనగలదని చెప్పారు.

ఒక ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ, రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలను తాను సుముఖమని కానని అన్నారు. మధ్యంతరం ఎన్నికలు భాగ్యవంతులను, ఎక్కువ డబ్బుకార్యాయాలు గలవారిని మాత్రమే వారికి ప్రయోజనకరమని అభిప్రాయపడ్డారు.

స్వీకరించ దూలింగ్‌వల్ల ఏర్పడిన పరిస్థితిని గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన న్యాయశాస్త్ర నిపుణులు పరిశీలిస్తున్నారని డాక్టర్ ఘోష్ తెలియచేశారు.

ఈజిప్టుకు సోవియెట్ భారీ బాంబర్లు

కయిరో, డిసెంబర్ 6— సంయుక్త అరబ్ రిపబ్లిక్ త్వరలో సోవియెట్ యూనియన్‌లో తయారైన టి. యు. 16 లాంగ్ రేంజ్ హెవీ బాంబర్లు పేరింపబడగలదని ఇక్కడ అధికవర్గాల నుంచి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ప్రత్యేకంగా దాడిచేయడానికి ఉద్దేశించబడిన ఈ విమానాలలో మిసైల్స్ అమర్చబడి ఉంటాయి. మూడువేల మైళ్ళ దూరాన్ని కొట్టగల శక్తి వీటికి ఉంటుందని తెలుస్తున్నది.

ఇంగ్లీషు రాకపోయినా కేంద్రం ఉద్యోగాలు

జనసంఘం నాయకుడు శ్రీ అతల్ బిహారీ వాజపాయ్‌కి ప్రధాని గాంధి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 6—

ఇంగ్లీషు చదవని విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో ఎటువంటి హాని జరగబోదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జనసంఘం నాయకుడు శ్రీ అతల్ బిహారీ వాజపాయ్‌కి నేడిక్కడ చెప్పారు.

శ్రీ వాజపాయ్ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో సంప్రదింపులు జరిపిన అనంతరం అధికార భాషా సమస్యకు పరిష్కారం చూపించి అమోదం పొందిన ఒక మెమొరాండం సమర్పించారు.

కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖల మధ్య జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలకు ఇంగ్లీషు అనువాదం కూడా ఉండాలనే నిర్బంధం ఉండడం న్యాయ సమ్మతం కాదని పక్షమార్పు ప్రధాని శ్రీమతి గాంధికూడా అంగీకరించినట్టు శ్రీ వాజ్‌పాయ్ అన్నారు.

"మా పార్టీ వైఖరిని స్పష్టం చేయాలనుకుంటున్నాను. హిందీని వ్యతిరేకించే ఎవరి మీదైనా దానిని బలవంతాన రుద్దడానికి మేము వ్యతిరేకులం. అది విధంగా ఇంగ్లీషు వద్దనే వారిమీద కూడా దానిని రుద్దకూడదని మేము అభిప్రాయపడుతున్నాము."

పార్లమెంటరీ పార్టీలోని అన్ని వర్గాలవారు ఇలాంటిచే సూచనలు కొనసాగిస్తున్నవి.

లోకసభలో రేపు ఈ బిల్లు పరిశీలనకు రానున్న సందర్భంలో నేడు జరిగిన సంప్రదింపుల ఫలితంగా ఈ బిల్లును స్థూలంగా బలపరచడానికి అంగీకరించారు.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నేడు రెండు గంటలపాటు సమావేశమైనప్పుడు హిందీ అనుకూల, ఇంగ్లీషు అనుకూల వర్గాలవారు తమ తమ వైఖరులను వివరించారు.

ఈ బిల్లులో కొన్ని చిక్కులకు పరిష్కారం తమగొనడానికి ప్రభుత్వం కృషి చేయగలదని ప్రధాని హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

కేంద్రం, రాష్ట్రాలమధ్య, రాష్ట్రాలమధ్య జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలకు సంబంధించిన నిబంధనలపై ఎక్కువసేపు చర్చ జరిగింది.

కేంద్రం, రాష్ట్రాలమధ్య ఉత్తర ప్రత్యుత్తరాల, అనువాదాల విషయంలో హిందీ, ఇంగ్లీషు రెండు భాషలలోని ఉత్తర ప్రత్యుత్తరాలకు అనువాదాలు జరగాలని కోరారు.

హిందీ రాష్ట్రాలు హిందీలో వర్తమానాలు ఎంపవచ్చునని. అయితే హిందీయేతర రాష్ట్రాలకు పంపే వర్తమానాలకు ఇంగ్లీషు ప్రతులను కూడా చేర్చాలని ఈ సమావేశంలో చెప్పారు

ఇంగ్లీషు వ్యతిరేక ఆందోళన

ఆగ్రాలో ప్రదర్శకులపై బాష్పవాయు ప్రయోగం

లక్నో, డిసెంబర్ 6— ఇంగ్లీషు భాషను తొలగించాలని ప్రదర్శనలు చేస్తున్న దౌర్జన్య పరులను చెదరగొట్టడానికి పోలీసులు నేడు ఆగ్రాలో చెండని రాకాకిమండి రైల్వే స్టేషన్ వద్ద లాఠీచార్జి జరిపి, బాష్పవాయువు ప్రయోగించారు.

రైళ్ళ రాకిపోకలను గురించి ప్రకటనలు చేసే గదిని ఎదర్కులు ధ్వంసం చేశారు. వారు అయిదుగురు పోలీసులను కూడా కొట్టారు.

రాష్ట్రంలో మరెక్కడా తీవ్రమైన సంఘటన జరిగినట్టు వార్తలు లేవు. కొన్ని చోట్ల ఇంగ్లీషు సైనుబోర్డులను ప్రదర్శకులు లాగి వేశారు.

మిర్జాపూర్ రైల్వే స్టేషన్ వద్ద ప్రదర్శకులు కొంత రైల్వే ఆస్తికి నష్టం వాటిల్లజేసినట్టు తెలుస్తున్నది.

లక్నోలో హర్తాళ్

లక్నోలో నేడు పూర్తిహర్తాళ్ జరిగింది. దుకాణాలన్నింటిని పూర్తిగా మూసివేశారు. సంయుక్త పోలీసు పార్టీ ఆధ్వర్యాన నేటి సాయంత్రం జనరంజక సభ జరిగింది.

అధికార భాషల సవరణ బిల్లు

కొద్దిమార్పులతో కాంగ్రెసు ఎం. పి లు బలపరచే సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 6— అధికార భాషల బిల్లును కొద్దిమార్పులతో కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలోని అన్ని వర్గాలవారు ఇలాంటిచే సూచనలు కొనసాగిస్తున్నవి.

లోకసభలో రేపు ఈ బిల్లు పరిశీలనకు రానున్న సందర్భంలో నేడు జరిగిన సంప్రదింపుల ఫలితంగా ఈ బిల్లును స్థూలంగా బలపరచడానికి అంగీకరించారు.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నేడు రెండు గంటలపాటు సమావేశమైనప్పుడు హిందీ అనుకూల, ఇంగ్లీషు అనుకూల వర్గాలవారు తమ తమ వైఖరులను వివరించారు.

ఈ బిల్లులో కొన్ని చిక్కులకు పరిష్కారం తమగొనడానికి ప్రభుత్వం కృషి చేయగలదని ప్రధాని హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

కేంద్రం, రాష్ట్రాలమధ్య, రాష్ట్రాలమధ్య జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలకు సంబంధించిన నిబంధనలపై ఎక్కువసేపు చర్చ జరిగింది.

కేంద్రం, రాష్ట్రాలమధ్య ఉత్తర ప్రత్యుత్తరాల, అనువాదాల విషయంలో హిందీ, ఇంగ్లీషు రెండు భాషలలోని ఉత్తర ప్రత్యుత్తరాలకు అనువాదాలు జరగాలని కోరారు.

హిందీ రాష్ట్రాలు హిందీలో వర్తమానాలు ఎంపవచ్చునని. అయితే హిందీయేతర రాష్ట్రాలకు పంపే వర్తమానాలకు ఇంగ్లీషు ప్రతులను కూడా చేర్చాలని ఈ సమావేశంలో చెప్పారు

హరియానా అసెంబ్లీ రద్దును సవాల్ చేస్తూ హైకోర్టులో రిట్ దాఖలు

మాజీ ముఖ్యమంత్రి వీరేంద్రసింగ్ చర్య

చండీఘర్, డిసెంబర్ 7—

హరియానా విధాన సభను రద్దుచేసి, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించడాన్ని సవాలు చేస్తూ మాజీ ముఖ్యమంత్రి రావ్ వీరేంద్ర సింగ్ హైకోర్టులో రిట్ దాఖలు చేశారు.

రాజ్యాంగంలోని 226 267 ఆర్టికిల్స్ ప్రకారం ఈ రిట్ దరఖాస్తు దాఖలు చేశారు.

రాజ్యాంగంలోని 356 వ ఆర్టికిల్ కింద రాష్ట్ర అసెంబ్లీని రద్దు చేస్తూ రాష్ట్ర పరిపాలన స్వాధీనం చేసుకొన్నట్టు రాష్ట్రపతి ప్రకటన జారీ చేశారు.

కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్రపతిని, హోం మంత్రి శ్రీ చవాన్‌ను ఈ రిట్ దరఖాస్తులో ప్రతివాదులుగా పేర్కొనడం జరిగింది.

రాజ్యాంగంలోని 356 వ ఆర్టికిల్ కింద రాష్ట్ర అసెంబ్లీని రద్దు చేస్తూ రాష్ట్ర పరిపాలన స్వాధీనం చేసుకొన్నట్టు రాష్ట్రపతి ప్రకటన జారీ చేశారు.

కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్రపతిని, హోం మంత్రి శ్రీ చవాన్‌ను ఈ రిట్ దరఖాస్తులో ప్రతివాదులుగా పేర్కొనడం జరిగింది.

రాజ్యాంగంలోని 226 267 ఆర్టికిల్స్ ప్రకారం ఈ రిట్ దరఖాస్తు దాఖలు చేశారు

అమెరికాలో వియత్నాం యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు

సమితి కార్యాలయం వద్ద పోలీసులచే బెత్తాల ప్రయోగం

ఆత్మాహుతికి యువకుని ప్రయత్నం

న్యూయార్క్, డిసెంబర్ 7—

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం వెలుపల 150 మంది వియత్నాం యుద్ధ ప్రతికూల ప్రదర్శకులను పోలీసులు నిన్న చెదరగొట్టారు. ఈ సందర్భంలో పోలీసులు బెత్తాలను ప్రయోగించారు. నిన్న న్యూయార్క్‌లో వియత్నాం యుద్ధవ్యతిరేక ప్రదర్శకులతో పోలీసులు అయిదు పర్యాయాలు సంఘర్షణ పడ్డారు.

ఇంతకు పూర్వం యుద్ధ వ్యతిరేక ప్రదర్శకులు అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ ప్రసంగిస్తున్న హోటల్ వద్ద పోలీసులతో పోరణ పడ్డారు. ఈ సందర్భంలో పోలీసులు రెండు వందలమంది ప్రదర్శకులను చెదరగొట్టారు.

పర్చింగ్ సైనిక సమీకరణ కేంద్రం వద్ద గుమిగూడిన ప్రదర్శకులను చెదరగొట్టడానికి కూడా పోలీసులు నిన్న ఉపయోగించారు.

